నవభూమి

www.navabhoomi.in

5 హైదరాబాద్ గురువారం 24, జులై,2025


# తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు: దొంగల ముఠా అరెస్టు



**నల్లగొండ-నవభూమి:** తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా రాత్రి సమయాల్లో దొంగతనాలు చేస్తున్న ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శరతచంద్రపవార్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఎరసానిగూడేనికి చెందిన ఉబ్బని యోగేశ్వర్, నల్లగొండ పట్టణంలోని బీటీఎసకు చెందిన వల్లూరి యువరాజ్, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన బాలెం రాజేష్, హైదరాబాద్‌కు చెందిన దస్తర్ బండిషఫీ సంవత్సర నుంచి రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తాళం వేసిన ఇళ్లలో రాత్రి సమయాల్లో దొంగతనాలు చేస్తున్నారు. వీరు నల్లగొండలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. వీరి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉందని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి నిందితులను అరెస్టు చేసి విచారణ చేశారు. బాలెం రాజేష్, దస్తర్ బండిషఫీ గతంలో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్, సరూర్‌నగర్, కూకట్‌పల్లి, బంజారాహిల్స్ పరిధిలో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేశారు. ఉబ్బని యోగేశ్వర్ తుర్కంజెల్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బాలెం రాజేష్, దస్తర్ బండిషఫీ అతనికి పరిచయమయ్యారు. వీరు తాగుడుకు, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి సులువు గా డబ్బులు సంపాదించాలని రాత్రి సమయాల్లో దొంగతనాలు చేసే వారు. యోగేశ్వర్ తన స్నేహితుడైన వల్లూరి యువరాజ్ చంద్ర, సాయికుమార్, శ్రీకాంతలకు ఈ విషయం చెప్పారు. రాజేష్, దస్తర్ బండిషఫీలు, మనోజ్ ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనాలతో పాటు తాళం వేసిన ఇళ్లలో దొంగతనం చేసేవారు.

## హత్నూర లో జ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం యువతకు కొత్త దిక్సూచి



**హత్నూర-నవభూమి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోఅంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గల్లా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన జ్ఞాన కేంద్రం జూలై 22, 2025 మంగళవారం రోజున ఘనంగా ప్రారంభమైంది. ఈ కేంద్రం విద్యకు, అభివృద్ధికి, యువతకు మార్గనిర్దేశనకు సేవలు అందించనుంది. ఈ ప్రారంభోత్సవంలో శ్రీ రవి గల్లా , శ్రీ లక్ష్మణ్ శ్రీ దుర్గేశ్ గల్లా , శ్రీ నల్లోల ఎల్లయ్య శ్రీ నాల్లోల దశరథ్ హాజరై, జ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో శ్రీధర్ గల్లా మాట్లాడుతూజ్ఞాన కేంద్రం ద్వారా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వనరులు, కంప్యూటర్ సదుపాయాలు, విద్యా మౌలిక సదుపాయాలు మరియు ప్రేరణాత్మక శిక్షణలు అందించబడతాయి. ఇది హాత్నూర ప్రాంత యువతలో విద్యాపట్ల చైతన్యం పెంచేందుకు ఒక గొప్ప అడుగు అవుతుంది. అని పేర్కొన్నారు ఈ కేంద్రాన్ని విజయవంతంగా స్థాపించేందుకు సహకరించిన, కొండగల్లా రవి గారికి ప్రతి ఒక్కరికి, గ్రామ ప్రజలకు, దాతలకు అంబేడ్కర్ యువజన సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు , శేఖర్ , పోచి , నరేందర్ , పి.శ్రీధర్ గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూ జే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడిగా డి. మాధవరావు



**వీపనగండ్ల జులై 24 నవభూమి:** వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఐ జి యు) తృతీయ జిల్లా మహాసభలో డి మాధవరావు (జనం సాక్షి ) జిల్లా బ్యూరో జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, జర్నలిజం వృత్తి ఫోర్త్ ఎస్టేట్ గా పని చేయాలని, విలేకరులు నీతి నిజాయితీగా పని చేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. విలేకరుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంక్షేమ పథకాలు అమలు కోసం కృషి చేస్తానని అన్నారు. విలేకరుల కోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం హెల్త్ కార్డు ఇచ్చే విధంగా, కార్పొరేట్ పాఠశాలలో విలేకరుల పిల్లలకు విద్య అందించడం కోసం ఫీజు రాయితీ కోసం కృషి చేస్తానని అన్నారు. విలేకరుల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

## సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





**వీపనగండ్ల, జులై 24 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థుల గణిత సామర్థ్యాలను తెలుసుకొని గణితంలో మెలకువలను విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, విద్యార్థులకు సులువైన పద్ధతిలో ఉపాధ్యాయులు బోధన చేయాలని అన్నారు. తదనంతరం మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న ఆరోగ్య చికిత్స గురించి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు ఇచ్చే టీకాల గురించి, గర్భవతులకు అందుతున్న వసతుల గురించి, ఓపీలో నమోదైన రోగులగురించి

## మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీపనగండ్ల జులై 24 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో సి యం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్హులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థికంగా సహాయపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య ఆరోగ్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే అధికారులతో మాట్లాడి వారిని ఆర్థికంగా ఆదుకుంటూ చెక్కులను వెంటనే విడుదల చేయిస్తున్న మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్న బొయ్య నాగేష్ 54 000,ఆవుల మన్యం 45 000/-ఎత్తం మౌనిక 44 000/-దయ్యపు చిన్నయ్య7500/-చెక్కులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. రవీందర్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, వైయస్ వెంకటయ్య,గోపి,కావలి మహేష్, సంఘం వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**పరిగి,జూలై 23 (నవభూమి)** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్ పి సి ఆధ్వర్యంలో పాఠశాలలు ఉపాధ్యాయుల సమస్యలపై దశల వారిగా యూఎస్ పి సి దోమ మండల ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని దోమ మండలం తహసిల్దార్ గోవిందమ్మ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ నిధులు మంజూరు చేసి అన్ని క్యాడర్ల బదిలీల పదోన్నతులు షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసిప్రతి పాఠశాలకు జీవో నెంబర్ 25 సవరించి ప్రతి పాఠశాలకు కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలని 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వర్క్ లోడ్ కు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలని తదితర సమస్యల పై మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ దోమ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు వసురాం,కే జంగయ్య జిల్లా కార్యదర్శి ముత్యప్ప,మండల సీనియర్ టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు వి.మెగ్యా, రవికుమార్.మల్లేశం,నరేందర్ మండల బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ ధనేశ్వర్ ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీబీ బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ





**మహబూబాబాద్ టౌన్ జూలై 23, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 15 మంది ట్యూబర్క్యులోసిస్ (టీబీ) బాధితులకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఒక నెలకు సరిపడా పోషకాహార కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. టీబీ ప్రాణాంతకమైన వ్యాధి కాదని, అందుబాటులో ఉన్న మందులు, బలవర్ధక ఆహారంతో పూర్తిగా నయం చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. టీబీ బాధితులు ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ ప్రోటీన్లతో కూడిన ఆహారం ఆరు నెలల పాటు తీసుకోవాలని సూచించారు. పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ, ఈ కేంద్ర పరిధిలోని టీబీ పేషెంట్లకు అవసరమైన పోషకాహారం అందించేందుకు అడగగానే స్పందించిన కాళోజీ వాకర్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంఘం చేసిన దాతృత్వ పనికి అభినందనలు తెలిపారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ సంస్థ చురుకుగా పాల్గొంటోందని, వాటిలో భాగంగానే టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ తోట శ్రీనివాస్, రాజేందర్, వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సోం విష్ణువర్ధన్, బాధ్యులు పాశం మల్లారెడ్డి, గోనె శ్యాం రావు, మామిండ్ల నరసింహారావు, పి హెచ్ సి సిబ్బంది, ఆశా వర్కర్లు, టిబి బాధితులు పాల్గొన్నారు.

## యువకుడు ప్రేమించి మోసం చేసాడని

# మందు తాగి యువతి మృతి



**పరిగి,జూలై 23 (నవభూమి )** పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా,దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా, దోమ మండలం పిర్లగుట్ట తండాకు చెందిన నేనావత్ లక్ష్మి తండ్రి హరిచంద్ వయస్సు (19) బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లి టైలరింగ్ గా పని చేస్తూ దోమ మండలం మోత్కూరు గోన్యా నాయక్ తండాకు చెందిన కేతవత్ రాహుల్ తండ్రి సూర్య నాయక్ ప్రేమించుకున్నారు. యువకుడు కారు కొన్న తర్వాత పెళ్లి చెసుకుందాం అందుకోసం డబ్బులు తీసుకు రమ్మని చెప్పడంతో యువతి 30000 రూపాయలు 3 తుల్లాల బంగారం ఇచ్చి యువతీ తమ గ్రామంలో బోనాల పండుగ ఉండడంతో తన సొంత గ్రామానికి వచ్చింది. ఇంతలో తను ప్రేమించిన యువకుడు నేను నిన్ను పెళ్లి చేసుకోను అని ఫోన్ చేసి తెలుపడంతో నా డబ్బులు బంగారం తిరిగి ఇవ్వమని అడగగా నేను ఇవ్వను నువ్వు చస్తా అంటే చావు అనడంతో పురుగుల మందు తాగింది. ఇది చూసిన తన బావ కొడుకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంబడే కుంటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ యువతి మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

### ఉపాధ్యాయులు లేకుండానే ప్రార్థన చేస్తున్న విద్యార్థులు





**పరిగి,జూలై 23 (నవభూమి)** వికారాబాద్ జిల్లా,దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఒకపక్క అధికారులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని చెబుతున్న అవి ఏమాత్రం లెక్క చేయకుండా తమ ఇష్టానుసారంగా పాఠశాలకు వస్తున్నారు. 9 గంటల 30 నిముషాలు గడుస్తున్న ఉపాధ్యాయులు లేకుండానే విద్యార్థులు ప్రార్థన చేయడం విశేషం కావున అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది

- మహిళలకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే
- వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు
- రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి
- ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు
- వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం













**వనపర్తి, జూలై 23(నవభూమి ప్రతినిధి):** మహిళా సాధికారతతో పాటు నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ ని లాభాల్లో తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. డిసెంబర్ 9, 2023 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు. అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత.భోయసవం చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీ కనుమరుగయ్యే స్థితి నుండి లాభాల బాట పట్టి నేడు సిబ్బంది ప్రతి నెల సకాలంలో జీతభత్యాలు పొందే స్థాయికి ఎదిగింది అన్నారు. వనపర్తి బస్ స్టేషన్ లో కొత్తగా ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయాల్సి ఉందని, బస్సుల సంఖ్యను సైతం పెంచే విధంగా శాసన సభ్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.యం. ఆర్టీసీ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు భువనేశ్వరి, జయసుధ, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## నకిలీ విత్తనాలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వీపనగండ్ల, జులై 23 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలోని పూర్ణ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు, ఎరువులు తీసుకున్న తర్వాత రసీదు కచ్చితంగా తీసుకోవాలని సలహా ఇచ్చారు. రైతులకు తెగుళ్ళకు అనుకూలంగా నాణ్యమైన ఎరువులను ఫర్టిలైజర్ యజమానులు అందించాలని అన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో పంటల సంరక్షణ కోసం రైతులకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలని అన్నారు. ఎరువుల దుకాణాన్ని పక్కిలించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం



**గరిడేపల్లి-నవ భూమి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజు లు తగ్గించాలని అలాగే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు బి ఆర్ఎస్ వి ఆధ్వర్యంలో కీతవారిగూడెం లోని పాఠశాలలు బంద్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పొలంపల్లి వేణు గౌడ్ గుండు వంశీ జక్కుల వినయ్ నర్సింగ్ అనిల్ మల్లారపు నవీన్ గుండు వినోద్ గార్లు పాల్గొనడం జరిగింది.

నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్ గురువారం 24 | జులై,2025

# బంగారం చోరీ కేసులో ముమ్మర దర్యాప్తు



**సూర్యాపేట-నవభూమి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని శ్రీసాయిసంతోషి నగల దుకాణంలో జరిగిన చోరీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. దుకాణంతో పాటు అనుమానితులు నివసించిన నివాసం వద్ద సేకరించిన ఆధారాల మేరకు చోరీకి పాల్పడిన వారు నేపాల్, జార్కండ్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుగా గురించినట్లు సమాచారం. చోరీకి పాల్పడిన వ్యక్తుల్లో ఇద్దరిపై గతంలో చోరీలకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. సూర్యాపేట పోలీసులు సంఘటనా స్థలంలో సేకరించిన ఫింగర్ ప్రింట్ల ఆధారంగా చోరీకి పాల్పడిన ప్రధానవ్యక్తిని గుర్తించారు. అయితే అనుమానితులను పట్టుకునేందుకు సూర్యాపేట నుంచి మూడు పోలీస్ బృందాలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయి. ఢిల్లీ, నేపాల్ సరిహద్దు, జార్కండ్ ప్రాంతాలకు ఈ బృందాలు వెళ్లి నేరస్థులను పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. చోరీ చేసిన అనంతరం నేరస్తులు విజయవాడ వైపు వెళ్లి అక్కడి నుంచి రైలులో వారి ప్రాంతాలకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అనుమానితులు సూర్యాపేటలో ఉండటానికి ముందు ఖమ్మంలో కొన్నినెలల పాటు నివసించి అక్కడ రాత్రి సమయంలో గుర్ఖాలుగా పనిచేసినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి సూర్యాపేటకు రెండు నెలల క్రితం వచ్చి గదిని అద్దెకు తీసుకుని నగలదుకాణంలో చోరీ చేసేందుకు రెక్కీ నిర్వహించిన చోరీకి పాల్పడ్డారు.నగల దుకాణంలో చోరీకి పాల్పడిన వ్యక్తులకు సంబంధించిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఖమ్మ ంలో ప్రైవేట్‌గా పనిచేసే వారిని అదుపులోకి తీసుకుని చోరీకి పాల్పడిన వారి గురించి వివరాలు రాబడుతున్నట్లు తెలుస్తోంది. సెల్‌ఫోన కాల్‌డేటా ఆధారంగా ఖమ్మంలో ఉన్న నేపాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి చోరీకి పాల్పడిన వ్యక్తి ఫోనకాల్స్ వెళ్లినట్లు గుర్తించారు.

## పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్స కోసం ఎల్ ఓసి అందజేసిన ఎమ్మెల్యే

- పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సకు
- 1 లక్ష 20 వేల రూపాయల విలువగల ఎల్ ఓసి మంజూరు
- ఎమ్మెల్యేకు బాధ్యత కుటుంబ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి, జూలై 23(నవభూమి ప్రతినిధి):**వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం మల్కుమియన్పల్లి గ్రామం వసురాం తండాకు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.1 లక్ష 20 వేల విలువ గల ఎల్ ఓ సి ని బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి ని ఎల్ ఓ సి మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరఫున 1 లక్ష 20 వేల రూపాయల విలువగల ఎల్ ఓసి మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు.తమ వైద్య సేవ కోసం ఎల్‌ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు బాధ్యత కుటుంబ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

**తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య, నాగరాజు**





**రామగిరి జులై 23 నవభూమి న్యూస్:**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి బోర్ మంజూరు చెసిన సింగరేణి,విషయం ఏమనగా, పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో మంచినీటి అవస్థలు ఎక్కువగా ఉండడంతో, గ్రామానికి బోర్ కావాలని తెలంగాణా ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ముస్త్యాల గ్రామ తాజా, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అడిగిన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు ఆర్ జీ 1 సింగరేని జి ఎం కి ఆదేశాలు జారీ చేయడంతో జి ఎం వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయడం జరిగింది. ముస్త్యాల గ్రామం లో మాల వాడలో బోర్ వేయించడం జరిగింది. గ్రామ పరిస్థితి చూసి అడిగిన వెంటనే బోరు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఆర్ జీ 1 జి ఎం లలిత్ కుమార్ కి సివిల్ డిపార్ట్ మెంట్. వరప్రసాద్ కి , వసంత్ కుమార్ , రవి కి గ్రామ ప్రజల తరఫున తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు సుందిళ్ల కృష్ణ, గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ రక్షిత్, మొగిలి, గ్రామస్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి జూలై 23 నవభూమి :** చిన్నంబావి మండల పరిది లోని కొప్పునూరు గ్రామానికి చెందిన అగన్న గారి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సాయంత్రం పాము కాటుకు గురై మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, గోవిందు శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ ఉప సర్పంచులు ఆనంద్ యాదవ్, తగరం కురుమయ్య, రాజేశ్వర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఆర్ట్ పోటీలో మిర్యాలగూడ చిత్రకారుడు విజయ్‌కు గోల్డెన్ బ్రష్ అవార్డు




**మిర్యాలగూడ నవభూమి, జులై 23:-** క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అమలాపురం వారు నిర్వహించిన సింధూర్ సెల్యూట్ ఇండియన్ సోల్జర్స్ అనే అంశం లో ఆన్ లైన్ ఆల్ ఇండియా పెయింటింగ్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు ఇనుగుర్తివిజయ్ కుమార్ కు గోల్డెన్ బ్రష్ అవార్డు లభించింది. పోటీలలో దేశంలోని 15 రాష్ట్రాల నుండి 250 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొన్నారని, భారత జవాన్లను స్మరించుకుందాం- వారి త్యాగాలను ప్రతి మదిలో చిరస్థాయిగా నిలుపుకుంటూ ఆపరేషన్ సింధూర్ సందర్భంగా చిత్రకారుల తమ భావాల చిత్రాలను దేశ నలుమూలల చాటాలన్న ఉద్దేశ్యంతో పోటీ నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు అంజి ఆకొండి తెలిపారు. త్వరలో అవార్డు, మెమొంటో, బంగారు పతకం అందజేస్తారని తెలిపారు. మిర్యాలగూడ చిత్రకారుల సంఘం విజయ్ కు అభినందించింది.

## డయాగ్నొస్టిక్ సెంటర్లు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే

**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెడికల్ రిజిస్ట్రేషన్ అథారిటీ జిల్లాస్థాయి సమావేశం**

**వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 కొత్త ఆసుపత్రులు, 5 రెన్యువల్, కొత్తగా ఒక ఆయుష్, ఒక డెంటల్, 2 డయాగ్నస్టిక్ వెరసి 17 దరఖాస్తులు**

**కమిటీ సభ్యులు దరఖాస్తులను క్షుణ్ణంగా స్ర్కూటినీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని అనుమతి మంజూరు:వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి, జూలై 23(నవభూమి ప్రతినిధి):** కొత్తగా వైద్య ఆసుపత్రులు, దయాగ్నొస్టిక్ సెంటర్లు పెట్టుకునే వారు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెడికల్ రిజిస్ట్రేషన్ అథారిటీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 కొత్త ఆసుపత్రులు, 5 రెన్యువల్, కొత్తగా ఒక ఆయుష్, ఒక డెంటల్, 2 దయాగ్నస్టిక్ వెరసి 17 దరఖాస్తులు కమిటి ముందుకు వచ్చాయి. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్ తో కూడిన కమిటీ సభ్యులు దరఖాస్తులను క్షుణ్ణంగా స్ర్కూటినీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని అనుమతి మంజూరు చేశారు.

వైద్య ఆసుపత్రికి, డెంటల్, దయాగ్నొస్టిక్ సెంటర్లలో తగిన సి.సి. టివి కెమెరాలు, పార్కింగ్, బయో వేస్ట్ మేనేజ్మెంట్ అగ్రిమెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి, అగ్ని మాపక నియంత్రికలతో పాటు ప్రాపర్టీ ట్యాక్స్ ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి నుంచి వెలువడే బయో వేస్టేజ్ ను ఎక్కడంటే అక్కడ పడేయకుండా బయో వేస్టేజ్ మేనేజ్మెంట్ వారికే ఇచ్చి నాశనం చేయించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం లేకున్న సి.సెక్షన్ చేయవద్దని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్లు వంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే 8897924875 నెంబరుకు ఫోన్ చేయాలని అట్టి పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ప్రతి వైద్య ఆసుపత్రి ఆవరణలో, లోపల అవసరమైన చోట సి.సి కెమెరాలు తప్పకుండా పెట్టి నిర్వహించాలని, అదేవిధంగా తగిన పార్కింగ్ స్థలం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ బి. శ్రీనివాస్, చిన్నమ్మ థామస్, దరఖాస్తులు చేసుకున్న ఆసుపత్రుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపూర్ మండల వ్యాప్తంగా బంద్ విజయవంతం

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు**



**మహదేవపూర్, జులై 23, నవభూమి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యాసంస్థల బంద్ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్ బంద్ పాటించారు. ఈ యొక్క బంధు కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు ప్రైవేట్ కార్పొరేటర్ విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు ఎస్ఎఫ్ఐ బృందం తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో చూసుకున్నట్లయితే 8వేల కోట్లకు పైగా పెండింగ్లో స్కాలర్షిప్స్ మరియు ఫీజులు ఎమ్మెస్ ఉండడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు అనేక మైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని మోసపూరిత మాటలు చెప్పి విద్యార్థులని మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కాలమైన విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో అనేకమైనటువంటి సమస్యలతో ఉంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాల్లో ఆశ్రమ పాఠశాలలో మొత్తంగా 90 కి పైగా విద్యార్థులు చనిపోవడం జరిగింది. అదేవిధంగా ఫీజులో నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. దీంతోపాటు నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దుచేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు.

అదేవిధంగా అదే భవనాలల్లో కొనసాగుతున్న గురుకులాలకు సంబంధించి సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. దాంతోపాటు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇంటర్ మరియు డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు తక్షణమే ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించని ఎడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి
- అయ్యవారిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ
- ఈ ఏడాదికి వచ్చే ఏడాదికి విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలే కానీ తగ్గకూడదని సూచన
- పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ ద్వారా కంప్యూటర్ ఆధారిత విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని సందర్శించిన కలెక్టర్

















**వనపర్తి, జూలై 23(నవభూమి ప్రతినిధి):**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాదికి వచ్చే ఏడాదికి విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలే కానీ తగ్గకూడదని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ ద్వారా కంప్యూటర్ ఆధారిత విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు. ఇంటర్నెట్, కంప్యూటర్లు సరిపడినాన్ని ఏర్పాటు చేసి ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్.. పలు ప్రశ్నలు సంధించి వారిలో గణిత సామర్థ్యాలను తెలుసుకున్నారు. గణితశాస్త్రంలో మెలుకువలు నేర్చుకొని పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పలు గణిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహూకరించారు. పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మనబడి కింద నిర్మాణం కి నోచుకుని సిద్ధంగా ఉన్న డైనింగ్ హాల్ను వెంటనే ఓపెన్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఎంఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళి, ఎంఈఓ జయరాములు, మహానంది, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటిపారుదల పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి, జూలై 23(నవభూమి ప్రతినిధి):**జిల్లాలో నీటిపారుదల పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నీటిపారుదల పెండింగ్ ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణప సముద్రంకు సంబంధించి ఇప్పటివరకు కేవలం 18 ఎకరాలు మాత్రమే భూసేకరణ జరిగిందని, ఇంకా సేకరించాల్సిన భూమి కోసం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సర్వే చేసేందుకు పట్టాదారుల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే వారికి అవగాహన కల్పించి ముందుకు వెళ్లాలని సూచించారు. బుద్ధారం రిజర్వాయర్కు సంబంధించి ఎస్డి ( సబ్ డివిజనల్ ) రికార్డ్, ఎంజాయ్మెంట్( అనుభవదారు రిపోర్ట్) రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బీమా ప్రాజెక్టు ఏఐబిపి ప్రోగ్రాం కింద చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న 26 ఎకరాలను వేగంగా సేకరణ చేయాలన్నారు. కాన్ చెరువు కాలువ నిర్మాణానికి సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు కావాల్సిన భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా అటవీ భూమి సేకరణ కోసం సర్వే చేసి పరవేష్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ నీటిపారుదల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీర్ మధు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నకారు రైతుల భూమిపై భూస్వామి దౌర్జన్యం



**రాయపర్తి జులై 23 రాయపర్తి:**మండలంలోని కొత్తూరు గ్రామ శివారులోని సన్నకారు రైతు భూమిపై భూస్వామి దౌర్జన్యానికి దిగి భయభ్రాంతులకు గురిచేస్తున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. బాధిత రైతు కుల్ల సమ్మయ్యకు కొత్తూరు గ్రామ శివారులోని 847/బి/ఏ సర్వే నంబర్లు 5 ఎకరాల పట్టా భూమి ఉంది. కొత్తూరు గ్రామ రైతులు పరస్పర ఒప్పందంతో వ్యవసాయ పోరాల వద్దకు వెళ్లడానికి బాటను ఏర్పాటు చేసుకున్నారు. రైతులు వ్యవసాయ పనుల అవసరాల నిమిత్తం రాకపోకులకు బాటను ఉపయోగించుకునేవారు. కాలక్రమేణా రైతులు అవసరాల కోసం భూమిని విక్రయించుకున్నారు. ఈ క్రమంలో పలుకుబడి కలిగిన పడాల భూస్వామి బాట తమ పట్టా భూమిలో ఉందని పంట సాగు చేశారు. రైతుల పట్టా భూమిలో నుండి కెనాల్ కాల్వ వెళ్లడంతో కెనాల్ పక్కనుండి బాట ఏర్పడడంతో కొందరు రైతులు పాత బాట కోసం వదిలేసిన భూమిని తిరిగి కలుపుకోవడం చేశారు. ఇదిలా ఉండగా సదరు భూస్వామి బాధితుడు సమ్మయ్య భూమిలోని పంటను ట్రాక్టర్ తో తొక్కించి పంట నష్టం చేశాడు. ఇదేంటంటే ప్రశ్నిస్తే ఇది నా భూమి అంటూ ఇలా బాట ఉండాలంటూ రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## ఖరీఫ్ సాగుకై వజీరాబాద్, ములకలకాల్వ మేజర్లకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:-** నాగార్జునసాగర్ ఎడమ కాలవ ఆయకట్టులోని వజిరాబాద్ మేజర్, ముల్కల కాలువ మేజర్ల ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు ఖరీఫ్ సాగు కోసం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు బుధవారం ఆయా మేజర్ కాల్వల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. సాగర్ ఎడమ కాల్వకు 3 రోజుల క్రితం లాంఛనంగా నీటి విడుదల చేశారు. మేజర్ కాల్వలకు నీటి విడుదల చేయలేదు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, ఎస్కే జిందా, ఎం. నర్సిరెడ్డి, నాగు నాయక్, సిద్దునాయక, డి.రవితేజ, శంకర్ రెడ్డి, అంజిరెడ్డి, బసవయ్య గౌడ్, , బిఎల్ఆర్ బ్రదర్స్, ఎన్ఎస్పి డిఇఇ జనార్దన్, ఎఇలు బిక్షం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ గురువారం 24, జులై,2025

# మోడీ పాలనలో బస్తాలో డబ్బులు సంచిలో నిత్యావసర సరుకులు :సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:-** మోడీ పాలనలో బస్తాలో డబ్బులు సంచిలో నిత్యావసర సరుకులు అన్న చందంగా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మిర్యాలగూడ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు ధరలను పరిశీలించిన సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలను అదుపు చేయటంలో ఘోరంగా వైఫల్యం చెందిందని వారన్నారు. ఇవ్వాళా పేద ప్రజలు ఏమి కొనేటట్లు లేదు ఏమి తినేటట్లు లేదే అన్న చందంగా ఎవరిస్తుందన్నారు. పప్పు దినుసులు, నూనెలు ఉప్పు మొదలుకొని ఏవి కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి లేకుండా ఉన్నాయని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెరుగుతున్న ధరలను అదుపు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజన్నపల్లి రామలింగం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్, వేములపల్లి దామరచర్ల మండల కార్యదర్శి లు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్, మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నగేష్ నాగయ్య పాల్గొన్నారు

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం




**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:-** ఎస్ఎఫ్ఐ, ఎఐఎఫ్డిఎస్, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. అనంతరం విద్యార్థి సంఘ నాయకులు సైదానాయక్, కాశి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగానికి మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శలు చేస్తూ ఇది దద్దమ్మ ప్రభుత్వమని చెప్పిన ప్రస్తుత సిఎం అధికారంలో వచ్చిన తర్వాత విద్యారంగాన్ని తుంగలో తొక్కినట్టు సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్న ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వమనాలా అని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 8600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లు సుమారు 70 కోట్ల గిరిజన హాస్టల్స్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుపుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, గురుకులాలు సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందన్నారు కావున తక్షణమే ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్, పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పెద్దలకు కమిషన్ల మీద ఉన్న సోయి ప్రభుత్వ విద్య బలోపేతం చేయడం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బలోపేతం చేయకుంటే బకాయి ఉన్న స్కాలర్షిప్ మెస్ చార్జీలను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విష్ణు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు వదుద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ ప్రసన్న నాయకులు మనీ అనిల్ రఘు అఖిల్ బన్నీ సమీర్ కిరణ్ కళ్యాణ్ సంపత్ సాయి పాల్గొన్నారు.

## ఎకనమిక్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన కల్మలచెరువు వాసి




**గరిడేపల్లి జులై 23 నవభూమి న్యూస్:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మలచెర్వు గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన చల్లా వెంకటమ్మ, వెంకన్న ల పెద్ద కుమారుడు చల్లా వీరాస్వామి 2020-21బ్యాచ్ లో ఎకనామిక్స్ విభాగం లో గోల్డ్ మెడల్ సాధించి ఈ రోజున నాగార్జున విశ్వవిధ్యాయం లో హైదరాబాద్ యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీ గారి చే సన్మానించబడి గోల్డ్ మెడల్ మరియు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ సాధించి తాను పుట్టిన కల్మలచెర్వు ఊరికే వన్నె తీసుకొని వచ్చాడని కల్మలచెరువు గ్రామ ప్రజలు స్నేహితులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా చల్లా వీరాస్వామి తల్లిదండ్రులు చల్లా వెంకన్న వెంకటమ్మ లు మాట్లాడుతూ నా కొడుకు గతంలో కూడా ఇంటర్ విభాగంలో 2017-18 బ్యాచ్ లో ఎకనామిక్స్ లో 100 కు 98 మార్కులు సాధించి కోమటిరెడ్డి ప్రతీక్ కాలేజీ ఉత్తమ విద్యార్థి గా ఎన్నికై కాలేజీ మేనేజ్మెంట్ ద్వారా పారితోషికం అందుకోవటం జరిగింది అని ఆనందం వ్యక్తం చేశారు.

## పిహెచ్సి గరిడేపల్లి ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటి రత్నం



**గరిడేపల్లి జులై 23 నవభూమి న్యూస్:** జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటి రత్నం పి హెచ్ సి గరిడేపల్లి నీ ఆకస్మికంగా సందర్శించినారు. పి హెచ్ సి లోని హాజరు రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ , ఫార్మసీ స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు , పి హెచ్ సి పరిధిలోని గ్రామాలలో ఏ ఒక్క చిన్న పిల్లవాడికి కూడా వ్యాక్సిన్ డోసెస్ మిస్ కాకుండా సక్రమంగా వాక్సినైజేషన్ ని నిర్వహించాలని తెలియజేశారు. పి హెచ్ సి కి వచ్చే ప్రతి పేషంటు తప్పకుండా ఆధార్ కార్డు తెచ్చుకొని ఈ- హెచ్ ఎంఐ ఎస్ పోర్టల్ లో తప్పకుండా ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాలలో డే బే ఫ్రైడే క్రమం తప్పకుండా చేస్తూ, అలాగే ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి రిపోర్ట్ లు ఇన్ టైంలో జిల్లాకు పంపవలసిందిగా సూచించారు. విసిసి ఎం లతీఫ్, ఐ నరేష్ .పి హెచ్ సి లో డా వి నరేష్, యశోదా ఎస్ ఎం, కృష్ణ, ఎల్ జి. ఉపేందర్,ఓ ఎస్ కృష్ణకుమారి పాల్గొనడం జరిగింది.

# జీ+2 కు అనుమతి.. 4 అంతస్తుల నిర్మాణం

- హైతాబాద్‌లో అడ్డుఅదుపులేని నిర్మాణాలు
- గ్రామపంచాయతీ ముందే బహుళ నిర్మాణాలు
- నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ
- మొద్దునిద్ర వీడని మండల టౌన్ ప్లానింగ్ అధికారులు




**చేవెళ్ల, జూలై 23నవభూమి:** రెండంతస్థులకు అనుమతులు తీసుకుని ఐదంతస్థులు కడుతున్న ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతున్నారు కొందరు భవన నిర్మాణదారులు. రాజకీయ అండతో అడ్డగోలుగా భవనాలు నిర్మించేస్తున్నారు. అంగబలాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు నీళ్లొదిలీ మనల్ని అడిగేదెవరన్న ధీమాతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అలాంటి నిర్మాణాలను మండల టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహారించడంతో..అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేకుండపోతుంది. మండల టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ బహుళ అంతస్తు నిర్మాణాల వైపు మాత్రం కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. షాబాద్ మండలపరిధిలోని హైతాబాద్, లో ఈ అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. హైతాబాద్ గ్రామపంచాయతీకి కనుచూపు మేర దూరంలో ఉన్న ఈ బహుళ అంతస్తు అధికారుల కంటపడకపోవడం విశేషం. ఒక్క హైతాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోనే పదికిపైగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఐదు అంతస్తులు బహుళ నిర్మాణాలు జరుగుతుంటే చూసి, తెలిసి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.'అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలకు మీరి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం'అనే మాటలు గాలి మాటలుగా మిగిలిపోతున్నాయి. కళ్ళముందు ఎన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటె షాబాద్ మండల టౌన్ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్ర పోవడం లేదు.

క్షేత్రస్థాయిలో మాత్రం ప్రమాదకరంగా నిర్మాణాలు జరుగుతున్నా బాధ్యతగా వ్యవహరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎప్పుడో పంచాయతీలో నిర్మాణానికి అనుమతులు తీసుకుని, అది కూడా రెండంతస్థులకు మాత్రమే తీసుకుని దీంతో పాటు నిబంధనల కనీసం పాటించకుండా జీం2 నిర్మాంచాల్సి ఉన్న ఇప్పటికే నాలుగు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇలా అక్రమంగా అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడుతు చలాన్రూపంలో లక్షల రుపాయలకు ఎగనామం పెట్టాడు. నిబంధనలకు విరుద్ధంగా అంతస్తుల మీద అంతస్తుల నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఓపెన్ డ్రైనేజీ, మురుగునీరు నిల్వతో నీరుకలుషితం సమస్యలతో ప్రజలు సతమతం... పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలి

### కమిషనర్ శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నేత పొదిల వెంకన్న, ప్రజల వినతి





**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:** మిర్యాలగూడ పట్టణంలోని 26వ వార్డు శాంతినగర్ పరిధిలో ఓపెన్ డ్రైనేజీ, మురుగునీరు నిలువ ఉండడం వల్ల బోర్ వెల్ నీరు కలుషితం తో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్న యాదవ్ కాలనీ వాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ కాలనీ పరిధిలోని జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో వర్షపు నీరు ఓపెన్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగునీరు కలిసి నిలువ ఉన్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ ప్రాంతంలో మురికికుంటగా మారి నీరు పొంగిపోతుందని, కాలనీవాసులు తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతినగర్లో పలుచోట్ల మురుగునీరు నిల్వ ఉండటం వల్ల పరిసర ప్రాంతాలలో బోర్ వెల్ లో కలుషిత నీరు చేరుతుందని కొన్ని బోర్ వెల్ లో నీరు నూరగ, రంగు మారిన విధంగా వస్తున్నాయని పేర్కొన్నారు. కలుషిత నీటిని వాడడంతో ఆరోగ్య సమస్యలు తీవ్ర మవుతున్నాయన్నారు. కాలనీలో



నీటిలో చెత్త డ్రైనేజీ వాసన వల్ల దుర్వాసన విపరీతంగా వస్తుందన్నారు. దోమలు విపరీతంగా పెరిగి పిల్లలు వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే అలర్జీలు, జలుబు, జ్వరాలతో బాధపడుతున్నారని తెలిపారు. డమురుగు కాల్వలు శుభ్రం చేయలని, పారిశుధ్యం పనులు మెరుగుపరచాలని, బోర్ వెల్ నీటి నమూనాలు పరీక్షించి అవసరమైతే వాటిని శుద్ధి చేయాలని వెంకన్న యాదవ్ కోరారు. దోమల నివారణ కోసం స్ప్రే చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, కాలనీ పరిధి అంతా పరిసరల పరిశుభ్రత పనులు మెరుగుపరచాలని, రోగవ్యాప్తిని నివారించాలని, సమస్యల పరిష్కారం కోసం శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి: విద్యుత్ డిఇ శ్రీనివాసచారి



**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:-** విద్యుత్ వినియోగదారుల ఫోరం వేదిక 25న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ ప్రత్యేక కోర్టు మిర్యాలగూడ డివిజన్ ఆఫీస్ ఆవరణలో సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాసచారి పత్రికా ప్రకటనలో తెలిపారు. సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూర్, త్రిపురారం, తిరుమలగిరి, అడవిదేవులపల్లి, దామచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ టౌన్ వన్, టూటౌన్, మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు హైదరాబాద్ నుండి చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ ఆఫీసర్. నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారంకై తెల్లకాగితంపై వ్రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చన్నారు. ఫిర్యాదు చేయుటకు ఎటువంటి నమూనా లేదు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదన్నారు. జిరాక్స్ కాపీలు కూడా అవసరం లేదన్నారు. వినియోగదారులు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులు ఫోరంకు విద్యుత్తు సరఫరాలో తరచు వచ్చు అంతరాయములు, విద్యుత్తు ఎక్కువ తక్కువ వచ్చు సమస్యలు, విద్యుత్ మీటరు సమస్యలు, విద్యుత్ బిల్లులలో సమస్యలు, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం, యజమాన్య పేరు బదిలీ సర్వీస్ లో మార్పు, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు, విద్యుత్ చట్టము, విద్యుత్ రెగ్యులేటరీ కమిషనరు ఆదేశాలకు లోబడి తగు విచారణ అనంతరం పరిష్కరించబడతాయన్నారు. ( విద్యుత్ చౌర్యము, విద్యుత్ ప్రమాదములు, పరిహారముల వంటి సమస్యలు ఫోరం పరిధిలోకి రావు) కన్స్యూమర్ గ్రీవెన్సస్ రిడ్రేసల్ ఫోరం-1 టీజీ ఎస్పీడీసీఎల్ ఇంటి నెంబర్ 8-3-167/14. టీజీఎస్పీడీసీఎల్. సిటీ స్టోర్స్ ఎదురుగా. జిటిఎస్. కాలనీ ఎర్రగడ్డ, హైదరాబాద్-45.... ఫోన్ నెంబర్- 040.23431431,.23431438 నంబర్లకు ఫిర్యాదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో మిర్యాలగూడ టౌన్ టూ ఎఇ రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి ఉన్నారు

## గరిడేపల్లిలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు

**గరిడేపల్లి నవభూమి జులై 23 :** నేడూ మొబైల్ ఫోన్ ద్వారా ఎన్నో రకాల తెలియని ఫోన్ నెంబర్లు నుండి వస్తున్న వివిధ రకాల వాట్సాప్ లింకులు ఓపేన్ చేయవద్దని తెలియని నెంబర్ నుండి ఫోన్ చేసి మేము బ్యాంకు అధికారులం మీ బ్యాంకు అకౌంట్ కి సంబంధించిన విషయం కోసం మీకు ఫోన్ చేశామని మీ మొబైల్ ఫోన్ కి ఒక ఓటిపి వచ్చింది ఆ ఓటిపి చెప్పండి అని కోరుతారని అలా మనం మన మొబైల్ కి వచ్చిన ఓటిపి




చెప్పడం వల్ల అకౌంట్ హ్యాక్ అవుతుంది అని అట్టి అకౌంట్లో ఉన్న డబ్బులు కొట్టివేయడం జరుగుతుంది అని ఇట్టి హ్యాకర్ల మోసలపై మోసపూరితమైన లింకులు ఓపేన్ చేయవద్దని జాగ్రత్త వహించాలని గరిడేపల్లి పోలిసులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై చలికంటి నరేష్, హెడ్ కానిస్టేబుల్ పటెపెంజర్ల వెంకన్న, కానిస్టేబుల్స్ బాలకృష్ణ, ప్రశాంత్, రఫియా, హెూం గార్డ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### గరిడేపల్లి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, (యూఎస్ పి సి)



**గరిడేపల్లి-నవభూమి:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు గరిడేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బండ కవిత గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. విద్య ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని యూఎస్పిసి జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె . బాల సైదిరెడ్డి సంఘం మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి,కోశాధికారి కిషోర్ బాబు, నాయకులు పిట్ట.వీరస్వామి,కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ రవీందర్ గార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయు లుండేలా చర్యలు తీసుకోవాలని, 40 మంది విద్యార్థులున్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు .అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పి.అర్.సి నివేదికను వెంటనే తెప్పించుకొని జూలై 1,2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, కె జి బి వి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని, అశాస్త్రీయంగా ఉన్న గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని మున్నగు 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రికి అందజేయవలసిందిగా కోరడం జరిగింది.

## ఐదు గ్రామాలకు నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి జూలై 23:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని మహిళలకు రూ. 1.5కోట్లు లాభం చేకూరిందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం రాష్ట్రంలో 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన, రూ.6, 680కొట్లు ఆదా చేసిన సందర్భంగా సంబరాలను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలపై ఉన్న గౌరవ మర్యాదలతో మహాలక్ష్మి తదితర పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. మహాలక్ష్మి పథకంతో పేద మధ్య తరగతి మహిళలు లబ్ధి పొందారన్నారు. పథకం వల్ల తమకు మేలు జరిగిందని మహిళా ప్రయాణికులు సౌజన్య, లక్ష్మి, దుర్గా, విద్యార్థిని మహాలక్ష్మిలు పేర్కొన్నారు. మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఘనంగా సన్మానించారు.

**ఐదు గ్రామాలకు నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

స్థానిక బస్ డిపోలో మిర్యాలగూడ నుండి సూర్యాపేట వయా బొమ్మకల్, కేశవపురం, దిలావర్ పూర్లో గ్రామాలకు నూతన బస్సులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ జండా ఊపి పంపారు. బస్సుల సాధనలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కృషి, పాత్ర ఉందన్నారు. బస్సులను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలన్నారు. మిర్యాలగూడ డిపోలో అన్ని కొత్త బస్సులే ఉన్నాయని, అది కూడా నూతన ప్రభుత్వం వల్లనే అని డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి డి. స్కైల్యాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, నాగునాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బసవయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎండి. జాని క్రికెటర్, నాయకులు పాతూరి శరత్, డిపో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, ఎస్టిఐ వైష్ణవి,పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

◆ కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి
◆ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో విస్తృత తనిఖీలు

**కాటారం,జూలై 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అర్బన్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో బుధవారం రోజున కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ,పాఠశాల సిబ్బందికి సంబంధించిన పలు రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదులు,వంట శాల,డైనింగ్ హాల్,హాస్టల్ చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పట్ల కలియ తిరుగుతూ పరిశీలించాడు.పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది విద్యార్థుల పట్ల,కళాశాల పట్ల చూపెడుతున్న సమిష్టీ కృషి పై సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ నిర్వహణలో ఇంకా మెరుగుదల కోసం కళాశాల ప్రిన్సిపల్ కు,సిబ్బంది కి కొన్ని సూచనలు సలహాలు సూచించారు.విద్యార్థులతో కలిసి బోజనాలు చేశారు.తరగతులు బాగా జరుగుతున్నాయా,భోజనం బాగుంటుందా, మినరల్ వాటర్ ఇస్తున్నారా,ఉపాధ్యాయులు ప్రతిరోజూ హాజరవుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.వంటశాలలో తనిఖీలు నిర్వహించి వండిన వంటలను తనకీలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్,కళాశాల ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి







**భూదాన్‌పోచంపల్లి-నవభూమి:** బుధవారం మండల లోని ఇంద్రియాల, గౌస్ కొండ, జిప్లెక్ పల్లి గ్రామాలతో పాటు పట్టణంలోని 13వ వార్డులో మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి యాదగిరి, యువజన నాయకులు చింతకింది కిరణ్, నోముల ఉపేందర్ రెడ్డి, నాయకులు మండల నరసింహ, వంగూరి స్వామి, వంగూరు పెంటయ్య, మహిళా నాయకురాలు కర్నాటి అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు సలిగంటి సోమయ్య కుటుంబానికి ఫార్టెల్డ్ డ్రైవర్స్ ఆర్థిక సాయం



**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం కుతుబ్బా పురం గ్రామానికి చెందిన సలిగంటి సోమయ్య కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు అతని మరణం తీరని లోటు అతని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ వారి దశదిన కర్మకు కుతుబ్ షా పురం గ్రామానికి తోటి ఫార్టెల్డ్ డ్రైవర్స్ వారి కుటుంబాని పరామర్శించి వారి వంతు సహా యంగా కుటుంబానికి దశదిన కార్యక్రమంలో భాగంగా వారి కుటుం బానికి 15000. వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు తోటి ఫార్చెడ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి




**మహాముత్తారం జులై23 నవభూమి:** అడవిముత్తారం పోలీస్ స్టేషన్ ను కాటారం డిఎస్పి ఏ. సూర్యనారాయణ సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్థానిక పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితుల గురించి అనుసరించాల్సిన పద్ధతుల గురించి వారికి క్లుప్తంగా వివరించారు. మరియు మావోయిస్టు కదలికల పైన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవలని పోలీసులకు సూచించారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**మహాముత్తారం జులై23 నవభూమి:** మహాముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండల వైద్యాధికారి దీప్తి విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 110 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణి చేసారు. అనంతరం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి డాక్టర్ రాజకుమారి, సూపర్వైసేర్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు అంజయ్య, దివ్య, శేఖర్ ,రాజు ,విశ్వనాథం, శ్రీశైలం ,రాజు ,మమత, జితేందర్, ఏఎన్ఎం రాధిక, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుకు నిప్పు పెట్టిన దుండగులు

## సుమారు రూ.20లక్షలు నష్టం











**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:-** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో మిర్యాలగూడ ఆర్టీసీ డిపోకు చెందిన పల్లెవెలుగు నైట్ హాల్ట్ బస్సుకు మంగళవారం అర్ధరాత్రి అనంతరం గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. టిజి 05 జడ్ 0047 నంబర్ ఉన్న బస్సు సుమారు పాక్షికంగా కాలిపోయింది. లోపల సీట్లన్నీ, టైర్లు కాలి పోయాయి, కిటికీల అద్దాలు పగిలి పోయాయి. పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్తున్న నాగిరెడ్డి అనే రైతు బస్సులో మంటలు రావడం గమనించి స్కూలులో పడుకున్న కండక్టర్ డ్రైవర్లకు తెలిపారు. వెంటనే వారు అగ్నిమాపక కేంద్రానికి, పోలీసులకు సమాచారం అందించడంతో మిర్యాలగూడ నుండి అగ్నిమాపక వాహనం సిబ్బంది వచ్చి మంటలు ఆర్పడం జరిగింది. సంఘటన స్థలాన్ని నల్లగొండ రీజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్యలు చేరుకుని పరిశీలించారు. నల్లగొండ నుండి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించింది. ఈ సందర్భంగా డిఎం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నష్టం అంచనా వేయలేదని సుమారు 15 నుండి లక్షల రూపాయల వరకు నష్టం ఉండవచ్చని పేర్కొన్నారు.

ఆర్టీసీలో అన్ని రకాల బస్సులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసినవని వాటి అంచనా నిపుణులు వేయాల్సి ఉంటుందని అన్నారు. కేసు నమోదు చేసి బస్సుకు నిప్పు పెట్టిన దుండగుల కోసం గాలిస్తున్నామని త్వరలో పట్టుకుంటామని రూరల్ సీఐ ప్రసాద్ అన్నారు.

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ లో

# ప్రత్యేక ప్రజావాణి ప్రారంభం

## 15రోజుల్లో సమస్యకు పరిష్కారం





**మిర్యాలగూడ నవభూమి, జూలై 23:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం మొదటిరోజైన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నత అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజా పాలన అందించాలి అన్ని విభాగాల అధికారులను ఒకే వేదికపై తీసుకొని రావాలన్నారు.వారంలో ఒకరోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ఆ శాఖల అధికారులకు తెలిపి 15 రోజుల్లో ఆ సమస్యని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.నియోజకవర్గ ప్రజలందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఎడిఎ డి.సైదానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమనార్సయ్య, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాసచారి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, పంచాయతీ రాజ్ డిఇఇ ఆదినారాయణ, నీటిపారుదల శాఖ డిఇఇ జనార్దన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు..

# విద్యారంగంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 23:** ఆదర్శ పాఠశాల విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా బుధవారం పురపాలక కేంద్రంతో పాటు మండలంలో ఉన్న అన్ని విద్య రంగ సంస్థలను బహిష్కరింపజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న సమస్యలను గాలికివదిలేసారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి పదవిని కూడా కేటాయించకుండా విద్యారంగాన్ని ఎంత నిర్వీర్యం చేస్తుందో అని ఆయన అన్నారు. ఇప్పటికీ ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నారని కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు సతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు స్కాలర్షిప్ ఫీజ్ రిమెంబర్ మంత్స్ తో పాటు ఎంతో మంది విద్యార్థులు ఫీజు కట్టలేక బడికి దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యారంగంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి కృషి చేయాలని లేని పక్షంలో ప్రాణంలో రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరుగంటి ముత్యాలు పోతగల నరసింహ సిరివల్లి, ప్రగతి ,రాధిక ,పరిమళ, తదితరులు ఉన్నారు.

# కలెక్టరెట్లో ఎరువుల ఫిర్యాదుల సెల్‌ను ప్రారంభించిన కలెక్టర్

**జనగామ నవభూమి ప్రతినిధి:** ఎరువులకు సంబందించిన ఫిర్యాదులను తెలియజేయడానికి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు సెల్ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవన్నారు రైతులుఇబ్బందులనుఎదుర్కొంటే వెంటనేతమకు తెలియజేయాలనీ ఇందుకోసమే. ఫిర్యాదుల సెల్స్ ఏర్పాటు చేశామన్నారు.పూర్తీ వివరాలకు 8977745512అనే నెంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు ప్రతీ గ్రామ పరిధిలో రెవెన్యూ, ఏఈఓ అధికారులతో ఒక బృందాన్ని నియమించి ఎరువులఅమ్మకంలో ఎలాంటి అవకతవకలుజరగకుండా చర్యలు తీసుకుంటా మన్నారు.ధరలు, స్థాక్. వివరాలు తెలిసేలా షాప్ బయటతప్పకుండ డిస్ప్లే చేయాలనీ. ఎరువుల అమ్మకం గురించి ప్రతీ డేటా రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలియజేసారు. ఈకార్య క్రమంలో జిల్లావ్యవసాయ అధికారిని అంబికా సోని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు




# ఫామ్ హౌస్ అక్రమ నిర్మాణంపై చర్యలేవి?

**అక్రమ ఫామ్ హౌస్ లకు నకిలీ నోటీసులు జారీ**

**గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధే సూత్రదారి**

**2.5 లక్షలు నొక్కేసిన గ్రామపంచాయతీ ఉద్యోగి**

**బయటపడిన గ్రామపంచాయతీ అవినీతి బాగోతం**

**అతనితో అండతోనే సదరు ఉద్యోగి నకిలీ డ్రామా**




**చేవెళ్ల, జూలై 23, నవభూమి:**ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పామ్ హౌస్ ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు సిండికేట్ గా మారటంతో అక్కడ అవినీతి రాజ్యమేలుతుంది. వారు తలుచుకుంటే అక్రమ నిర్మాణాలకు నకిలీ నోటీసులను సృష్టించగలరు. నకిలీ నోటీసులు ఇచ్చి అందిన కాడికి నిర్మాణదారుల నుంచి గ్రామపంచాయతీకి చెందిన ఓ ఉద్యోగి అమ్యామ్యాలు అందుకొని అక్రమ నిర్మాణాలను సక్రమ నిర్మాణాలుగా సృష్టించే ప్రయత్నం చేయగా అధి కాస్త బెడిసి కొట్టింది. అక్రమ ఫామ్ హౌస్ లకు నకిలీ నోటీసులు జారీ చేసిన గ్రామపంచాయతీ ఉద్యోగులు లక్షల్లో దండుకుంటున్నారు.గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఈ వ్యవహారంలో సూత్రదారి కావడం ఆయన అండతోనే గ్రామపంచాయతీ ఉద్యోగిని పావుగా వాడుకుని అక్రమ నిర్మాణదారు నుంచి 2.5 లక్షలు రూ. లు మాజీ ప్రజా ప్రతినిధి నొక్కేశాడు. ఇక్కడి గ్రామం మాజీ ప్రజా ప్రతినిధి మాటే పంచాయతీ ఉద్యోగులకు ,సిబ్బందికి శిలా శాసనం. ఆలస్యంగా బయటపడిన గ్రామపంచాయతీ అవినీతి బాగోతం ఎక్కడో కాదు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని ఆలూరు మేజర్ గ్రామపంచాయతీలో జరిగింది.ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు గతనాలుగునెలలుగా పంచాయతీ ఉద్యోగి వద్దనే ఉండటం ఇప్పుడు అసలు విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

కాసుల కోసమే కక్కుర్తి పడి నకిలీ నోటీసులు ఇచ్చారన్నది తేటతెల్లమయ్యింది. అసలు నాలా కన్వర్షన్ లేకుండా బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఎలా ఇస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.అనుమతులు లేని నిర్మాణాలన్ని పైఅధికారులకు తెలిసే జరుగుతున్నయని అనడానికి ఇదొక ఉదాహరణ. అధికారులకు లెక్క కుదిరాక పచ్చజెండా ఊపుతున్నారన్న విమర్శలున్నాయి. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరిగితే నకిలీ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, ముడుపులు అందితే చాలు నేతి పరమాన్నం పెడుతున్నారనే తీవ్ర విమర్శలు వెల్లువెతతున్నాయి. నోటీసుల తర్వాత ఎటువంటి చర్యలు ఉండడం లేదు. కొందరు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధుల అండదండలతోనే అక్రమ నిర్మాణాల తంతు వ్యవహారం కొనసాగుతున్నదని స్థానికులు అవినీతి అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. అనుమతుల పేరుతో కొందరు పదవులు లేకపోయినా వారిదే రాజ్యం అన్నట్టుగా చలామణి చేస్తూ నిర్మాణదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పెద్ద ఎత్తున చేపడుతున్న నిర్మాణాలు అధికారులకు, పంచాయతీ ఉద్యోగులకు వరంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అలసత్వం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం లోపం కారణంగా అధికారుల అండదండలతో గ్రామపంచాయతీల ఉద్యోగుల అవినీతిరాజ్యమేలుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నారు.

**అంత అధికారుల కనుసన్నలోనే నిర్మాణాలు**

అధికారుల కనుసన్నలోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నయన్న ఆరోపణలతో పాటు నిర్మాణదారుల నుండి పెద్ద ఎత్తున లక్షల్లో వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలూరు సర్వే నెంబర్ 156 లో ఎటువంటి హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా 11 ఎకరాలలో ఏడాది క్రితం ఫామ్ ల్యాండ్ పేరుతో ప్లాట్లు చేసి విక్రయించారు.

**నోటీసులు ఇచ్చి 2.5 లక్షలు నొక్కేశారు**

ఈ వెంచర్ లో నగరానికి చెందిన ఓ వ్యక్తి ప్లాట్ కొన్నాడు. నాలుగు నెలల క్రితం ఫామ్ హౌస్ నిర్మాణం చేపట్టాడు. అక్రమ నిర్మాణం జరుగుతుందన్న విషయం తెలుసుకున్న అప్పటి గ్రామపంచాయతీ సెక్రటరీ నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చి 2.5 లక్షలు నొక్కేశారు. అప్పుడు ఇచ్చిన నోటీసులు ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయంలో లేకపోవడం కాసుల కోసమే నకిలీ నోటీసులు ఇచ్చారని తెలుస్తుంది. ఫామ్ హౌస్ నిర్మాణదారులడితో అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టవద్దంటు, బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఇస్తామంటూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఓఉద్యోగి ఆలూరు గ్రామానికి చెందిన రాజకీయనాయకుడు గ్రామ పెద్దమనిషి కలిసి, నిర్మాదారుడి నుండి ఏకంగా 2.5 లక్షలు ముడుతలు అందుకున్నారు. అనుమతుల పేరిట నిర్మాణదారుడికి గ్రామపంచాయతీ ఉద్యోగి ఒకరు నఖిలి స్టాంపులు వేసి నఖిలి పత్రాలు జారీ చేశారు. నాల కన్వర్షన్ లేకుండా ఏ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకూడదు. కాని అసలు ఈ ఫామ్ హౌస్ నిర్మాణం నాల కన్వర్షన్ లేకుండానే తనకు అన్ని అనుమతులు గ్రామపంచాయతీ ఇచ్చిందని నిర్మాణదారుడు చెప్తుండటం విడ్డూరం. కాని ఇప్పటివరకు ఆ నిర్మాణానికి సంబంచిన పత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో లేకపోవడంతో, నాలుగు నెలలైన ఆ నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్స్, ఇతర పత్రాలు సదరు గ్రామపంచాయతీకి చెందిన ఓఉద్యోగి వద్దనే ఉండటం గమనార్హం. వీరు గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి ఇష్టరాజ్యాంగ ఇలా ఆలూరు గ్రామపంచాయతీ పరిధిలోని చాలావరకు అక్రమ నిర్మాణదారుల నుండి వీరు ఇలాగే గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి నుండి వస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులపై తమ చర్యలు తీసుకోవాలని అక్రమ ఫామ్ హౌజ్ లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఇంత జరుతున్న సంబంధిత మండల పంచాయతీ శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం గమనార్హం. ఇప్పటికైన అవినీతి అక్రమాలకు పాల్పడిన గ్రామ పంచాయతీ ఉద్యోగులపై జిల్లా పంచాయతీ అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**వివరణ ..**

**అక్రమ నిర్మాణాలపై విచారణ చేపడతాం -విఠలా చారీ ఎంపిఓ చేవేళ్ల మండలం**

అక్రమ నిర్మాణాలపైన తక్షణమే విచారణ జరిపి చర్యలు చేపడతాం. మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఆలూరు గ్రామ పంచాయితీ ఉద్యోగిపైన వచ్చిన ఆరోపణలపైన విచారణ జరుపుతాం. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం.

నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ గురువారం 24, జులై,2025

# అన్యాక్రాంతం అవుతున్న భూములను రక్షించాలి:తహశిల్దార్‌కు రైతు సంఘం వినతి

**పాలకుర్తి-నవభూమి:**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఉన్న అనేక చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల భూములు రియల్ ఎస్టేట్ ఖబ్జాదారుల బారిన పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, వాటిని రక్షించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ..అన్ని చెరువులు, కుంటలు,రిజర్వాయర్‌కు తగిన బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవల్ ( ఎఫ్ టి ఎల్) ఆధారిత హద్దులను స్పష్టంగా నిర్ణయించి, వాటిని సర్వే చేసి ప్రభుత్వం ద్వారా నోటిఫై చేయాల్సిన అవసరం ఉందన్నారు.చెరువులు, కుంటలు జల సంరక్షణకు నాంది కాగా, వాటి వద్ద అక్రమ నిర్మాణాలు, స్థల మార్పిడి, లే అవుట్ల రూపంలో సాగుతున్న రియల్ ఎస్టేట్ ఆక్రమణలు భవిష్యత్‌ను తలంచగా ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు.

**సంబంధిత ప్రభుత్వ నిబంధనలు:**1.తెలంగాణ జి ఓ .నంబర్ 111, 2016, తదనుగుణ జి ఓ. ఎస్ . ప్రకారం చెరువుల చుట్టూ కనీసం 30 మీటర్ల బఫర్ జోన్ ఉండాలి. **ఈ ప్రాంతంలో నిర్మాణాలు నిషిద్ధం.**2. సుప్రీం కోర్ట్ డైరెక్షన్స్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ప్రకారం %-% నీటి మూలాలను ఆక్రమించడం, నిర్మాణాలు చేపట్టడం పర్యావరణ హననం కింద పరిగణించబడుతుంది.

3. వాటర్ బాడీస్ ప్రొటెక్షన్ రూల్స్, 2020 ( టీఎస్ డబ్ల్యూ ఆర్ ) ప్రకారం ప్రభుత్వం ప్రతి చెరువు రిజర్వాయర్‌కు (ఎఫ్ టి ఎల్) మ్యాపింగ్, బ్యాంక్ డిమార్కేషన్ చేయాల్సిన బాధ్యత కలిగి ఉంది.



# ఘన్పూర్ రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూలై 23:**జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలోని ఘన్పూర్ రిజర్వాయర్ ప్రధాన కాలువ ద్వారా పాల కుర్తి నియోజకవర్గ రైతుల పంట పొలాలకు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రేస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,జిల్లా నాయకులు డాక్టర్ సోమేశ్వర్,సుధీర్ రెడ్డి,దేవరుప్పుల మండల బిసి,మైనారిటీ,ఎస్టీ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్,మహ్మద్ రసూల్,భూక్య సజ్జన్,ఇనుముల నాగరాజు,నాయకులు బోనగిరి యాకస్వామి,మహ్మద్ జాకీర్ పాల్గొన్నారు.

# నేషనల్ నెట్బాల్ ఛాంపియన్షిప్‌లో సత్తాచాటిన విద్యార్థినిలు

### అభినందించి సత్కరించిన కలెక్టర్





**జనగామ నవభూమి ప్రతినిధి:** నేషనల్ నెట్ బాల్ చాంపియన్ షిప్లో సత్తా చాటిన జనగామ జిల్లా విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తమిళనాడులో ఈనెల 17 నుండి 20 వరకు జరిగిన సౌత్ జోన్ నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలో ఐదుగురు క్రీడాకారిణిలు తెలంగాణ జట్టు టైటిల్స్ సొంతం చేసుకొని సత్తాచాటారు.జోషిత సునయన, అర్చన, వైష్ణవి,శ్రుత కీర్తి,అక్షయలు మన జనగామ జిల్లాకు చెందిన వారు కావడంఎంతో అభినందనీయమనికలెక్టర్‌కొనియాడారు.ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి. వెంకట్ రెడ్డి, జిల్లావిద్యాశాఖ అధికారి భోజన్న,కోచ్ రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి:**ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ వైద్యధికారులను ఆదేశించారు.బుధవారంజనగామ మండలంలోని చౌడారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వ బాలికల మోడల్ స్కూల్ను అదనపుకలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రాష్ట్రీయబాల్ స్వస్తియ కార్య క్రమంతో విద్యార్థులకునిర్వహిస్తున్న వైద్య పరీక్షలను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.బాలికలకు తప్పని సరిగా వైద్య పరీక్షలను నిర్వహించాలని అందుకు సంబంధించిన నివేదికను అంద జేయాలన్నారు.ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదన్నారు.అందుకు కావాల్సిన మందులు అందుబాటులో ఉంచుకోవా లని సూచించారు.మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా వైద్య పరీక్షలు చేసిన విద్యార్థులసంఖ్యను కూడా అడిగి తెలుసు కున్నారు.సీజనల్వ్యాధులుప్రభలే అవకాశమున్నందున ఉపాధ్యాయులు విద్యార్థినులకు వేడి చేసి చల్లార్చిన త్రాగునీరును ఇవ్వాలన్నారు. తాజాగా వండిన ఆహారాన్ని బాలికలకుఅందజేయా లన్నారు. అందుకు పరిశు భ్రమైన వంట సామాగ్రి ఏర్పాటు చేసుకొని స్వచ్ఛమైన నాణ్యత వస్తువులను తెప్పించుకుంటూ,తాజా కూర గాయలనువినియోగించాల న్నారుఅధికారులు తనిఖీలు చేపట్టాలని రోజువారీగా నివేదికలు అందించా లన్నారు.అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవోసంపత్కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఆర్బిఎస్కె డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు





**కాటారం,జూలై 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్టే శ్రీశైలం,కొట్టే శ్రీహరి ల తల్లి బుచ్చమ్మ సంవత్సరీ కం జరుగగా అట్టి కార్య క్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బుచ్చమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అలాగే పరికిపల్లె గ్రామానికి చెందిన జక్కు మల్లమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,అంగజాల అశోక్,కొట్టే ప్రభాకర్,కడారి విక్రం,గోనె మహేష్,గడ్డం కొమురయ్య యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్,కొండగోర్ల రామ్ నారాయణ,కోట్టే సతీష్,వినయ్ రావు,దొంగిరి రవి, దొంగిరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా రైతులకు సమృద్ధిగా అందించాలి

### నిర్దేశించుకున్న ఆయిల్ ఫామ్ లక్ష్యాలను అధిగమించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి:జులై(23):**యూరియాను రైతులకు సమృద్ధిగా అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.బుధవారంయూరియా విక్రయాలు, ఆయిల్ ఫామ్ లక్ష్యాలపై వ్యవసాయ, పోలీస్,ఉద్యానశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.యూరియా రైతులకు కావాల్సిన విధంగా పంపిణీ అయ్యేలా అధికారులు విస్తృతంగాతనిఖీలు చేపట్టాలన్నారు.ప్రతి ఫెస్టిలైజర్ షాపును తనిఖీ చేయాలన్నారు. యూరియా స్టాక్ వివరాలు బోర్డ్ పై ప్రదర్శింప చేయాలని, రిజిస్టర్ లు పరిశీలించి, గోదాంలు తనిఖీ చేయాలన్నారు.యూరియా రాకముందే డీలర్లతో మాట్లాడి స్టాక్ను పరిశీలించుకోవాలన్నారు. విక్రయాలలో రైతుకు ఉన్న ఎకరాలను బట్టి బ్యాగ్ల విక్రయం జరగాలన్నారు.అందుకు రైతు వివరాలు రిజిస్టర్లో నమోదు చేయించాలన్నారు. రైతు పేరు, గ్రామం, మండలం, సెల్ నెంబర్ తో సహా నమోదు చేయాలని, అదే విధంగా కొనుగోలు చేసిన యూరియాను ఎకరాలతో సరి చూడాలన్నారు. ఎకరాలకు సరిపోను యూరియాను మాత్రమే విక్రయించాలన్నారు. అధికంగా బ్యాగులు విక్రయించకుండా తనిఖీ చేపట్టాలన్నారు.బోర్డ్ లో ఉన్నధరలను ఆన్లైన్,ఆఫ్లైన్లతో సరిచూడాలని తెలియజేసారు.యూరియా విక్రయాలు క్రమ బద్ధంగా జరిగేలా వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపడుతూ పోలీస్‌అధికారులతోసమన్వయం చేసుకొని నిల్వలపై దృష్టిని పెట్టా లన్నారు.యూరియావ్యవసాయానికే వినియోగించాలని, ఇతరత్రాలకు వినియోగిస్తేచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.ఆయిల్ ఫామ్ 25 ఎకరాలలక్ష్యాలనుసాధించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రైతులకు వెన్నంటి ఉండి ప్రోత్స హించాలని, సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, లక్ష్యాలు సాధించడంలో జాప్యం జరగ రాదన్నారు.ఆయిల్ఫామ్ సాగుకు జిల్లాలో వనరులు సమృద్ధిగా ఉన్నాయని,వర్షాలుపడుతున్నందున వేగవంతం చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లోడిసిపి.రాజమహేంద్ర నాయక్, ఆర్డీఓలు గోపిరామ్, డిఎస్.వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు ,వ్యవసాయశాఖ ఏడీఏలు ఏఓలు, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీపై నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్








**జనగామ నవభూమి ప్రతినిధి:** జులై(23)బీరాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఆర్టీసీ ని బలోపేతం చేయడమే కాక నమ్మకాన్ని పెంచినట్లు అయిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.బుధవారం జనగామ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంతో విజయవంతంగా ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పయనిస్తున్నందున వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ,ఒక్క జనగామ డిపోలో 2.26 కోట్ల మహిళలు ప్రయాణించి 108.96 కోట్లు ఆర్టీసీ ప్రగతిసాధించినట్లుతెలియజేశారుఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని మహిళలుఎక్కనిబస్సులేదన్నారుబస్సుల ద్వారా ఆదాయం సమకూరడంతో మహిళా సంఘాలు బస్లను కొనుగోలు చేసి తద్వారా లబ్ధి పొందడమే కాక ఆ బస్సులకు యజమానులుగా మారారని ఈసందర్భంగా ఆర్టీసీని కలెక్టర్ప్రత్యేకంగాఅభినందించారుమహిళలు సాధికారిత దిశగా కొనసాగటం ఇది ఒకతార్కాణంగా పేర్కొన్నారు.ఏఎస్పి పండేరి చేతన్ నితిన్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ లాభాల బాటలోపయనించడం సంతోషకరంగా ఉందన్నారు. అందుకు మహాలక్ష్మి పథకమేకారణంగాతెలియజేశారుబస్టాండ్ లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ వస్తువులను జాగ్రత్త పరుచు కోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు నిరంతరంపర్యవేక్షణ చేస్తూ ప్రయాణికులకు మరింత భద్రత కల్పించాలన్నారు.ఈసంద ర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ, ఆర్టీసీ ప్రగతిని తెలియజేస్తూ ఒకప్పుడు 36 వేల మంది ప్రయాణించే ఈ ప్రాంతం ఇప్పుడు 56 వేల మంది ప్రయాణికులతో 66శాతంతో మహిళలతోనే ప్రయాణాలు కొనసాగుతున్నట్లు వివరించారు. 97ఆర్టీసీ డిపోలకు సంబంధించిన 341 బస్ స్టేషన్లలో ఈవేడుకలుఘనంగా నిర్వహించడం జరిగిందనీ తెలియజేశారు. ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పరుగులు పెడుతున్నదని అందుకు ఆర్టీసీ ఉద్యోగులు అందిస్తున్నసహకారం మరువలేనిదన్నారు.ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో ఆర్థికంగా లబ్ధి పొందుతున్న మహిళ ఉద్యోగులు మండల విద్యాశాఖ అధికారి కళావతి, ఉపాధ్యాయురాలు స్వరూపలు స్పందిస్తూ జనగామ ప్రాంతం జన సాంద్రత గల ప్రాంతమని ఆర్టీసీ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడంలో విజయవంతం సాధించిందన్నారు.ప్రతి నెల ఆర్థిక భారం తగ్గడంతో కుటుంబాలు ఆనందంగా ఉన్నాయన్నారు.ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వలన ప్రగతి బాటలో దూసుకుపోతుండడంతో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటీలలో గెలుపొందగా జిల్లా కలెక్టర్ శాలువాలతో వారిని ఘనంగా సన్మానించి ప్రత్యేక బహుమతులను అందించారు.ఈకార్యక్రమంలోడిఆర్డిఓఅదనపు పిడి నూరుద్దీన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మమత ఆర్టీసీ అధికారులు సిబ్బంది ఉచిత మహిళప్రయాణికులుతదితరులు పాల్గొన్నారు

### కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# టీబీ బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ





**మహబూబాబాద్ టౌన్ జూలై 23, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 15 మంది ట్యూబర్క్యులోసిస్ (టీబీ) బాధితులకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఒక నెలకు సరిపడా పోషకాహార కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. టీబీ ప్రాణాంతకమైన వ్యాధి కాదని, అందుబాటులో ఉన్న మందులు, బలవర్ధక ఆహారంతో పూర్తిగా నయం చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. టీబీ బాధితులు ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ ప్రోటీన్లతో కూడిన ఆహారం ఆరు నెలల పాటు తీసుకోవాలని సూచించారు.పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ, ఈ కేంద్ర పరిధిలోని టీబీ పేషెంట్లకు అవసరమైన పోషకాహారం అందించేందుకు అడగగానే స్పందించిన కాళోజీ వాకర్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంఘం చేసిన దాతృత్వ పనికి అభినందనలు తెలిపారు.కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ సంస్థ చురుకుగా పాల్గొంటోందని, వాటిలో భాగంగానే టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ తోట శ్రీనివాస్, రాజేందర్, వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సోం విష్ణువర్ధన్, బాధ్యులు పాశం మల్లారెడ్డి, గోనె శ్యాం రావు, మామిండ్ల నరసింహారావు, పి హెచ్ సి సిబ్బంది, ఆశా వర్కర్లు, టిబి బాధితులు పాల్గొన్నారు.

# వేడి ఆహారాన్ని విద్యార్థులకు ఇవ్వాలి: అదనపు కలెక్టర్ పింకేశ్

### భోజనం నాణ్యతతో వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సీజనల్ వ్యాధులకు అవకాశం ఇవ్వద్దు



**జనగామ నవభూమి ప్రతినిధి:** వేడి వేడిగా ఉన్నటువంటి ఆహారాన్ని మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ ఆదేశించారు.బుధవారం జనగామ మండలంలోని చౌడారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వ బాలికల మోడల్స్కూల్ వంటశాలను, మరిగడి ప్రాథమిక వైద్య సబ్ సెంటర్ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించారు.విద్యార్థులకు వేడిగాఉన్నటువంటి ఆహారపదార్థాలను మాత్రమే ఇవ్వాలన్నారు.అదేవిధంగా త్రాగేందుకు వేడిచేసి చల్లార్చిన నీటినేత్రాగునీరుగాఇవ్వాలన్నారు. వంటశాల ఎల్లప్పుడూపరిశుభ్రంగా ఉండాలన్నారు. వంటశాలకు చుట్టుపక్కల చెత్త చెదారం ఉండ రాదన్నారు.బాలికలకు చేస్తున్న వైద్య పరీక్షల ను పరిశీలించారు. విద్యార్థులు అధైర్య పడరాదని చెప్పారు.ఆరోగ్యం విషయంలో అశ్రద్ధచేయరాదని,వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని మందులుసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సంపత్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, డాక్టర్లు, వైద్య సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో అన్ని స్థానాల్లో పోటీకి సన్నద్ధం కావాలి

### భాజపా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



**పాలకుర్తి నవభూమి జూలై 23:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ నందు బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో..స్థానిక సంస్థల ఎన్నికల మండలసమావేశం బుధవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ బిజెపి నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటుంది అన్నారు. పాలకుర్తి మండలం అంటేనే చైతన్యం కలిగిన గడ్డ ఇక్కడ యువత పోరాటం లో ముందు ఉంటారు అన్నారు.మోడీ దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారు బిజెపి ని కోరుకుంటున్నారు అన్నారు.పాలకుర్తి మండలం లోని ప్రతి వార్డ్ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ అన్ని స్థానల్లో బిజెపి పోటీ చేస్తుంది అన్నారు.కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త పని చేయాలి అన్నారు.ప్రజా సమస్యలపైన పోరాటం లో బిజెపి ముందు ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సృజన్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, తాజా మాజీ ఎంపీటీసీలు కొడిశాల యాదగిరి, అనుముల ఎల్లయ్య, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, మండల ఉపాధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, శ్రీనివాస్, పూజారి మహేష్ గౌడ్, లకవత్ రవి, నునవత్ శంకర్, తండా వినయ్, చిక్కుడు అశోక్, శ్రీను, ప్రవీణ్,పిట్టల సైదులు,రాజు నాయక్,ఉపల్లయ్య,భాస్కర్ పాల్గొన్నారు.

# విస్తృతంగా పోలీసుల తనిఖీలు



**మహాముత్తారం జులై23 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో అడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ పోలీసులు అటవీ ప్రాంతాలకు వెళ్లే సరిహద్దు దారుల్లో జరగబోయే మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## మునిసిపల్ కమిషనర్‌కు హెచఆర్‌సీ నోటీసులు

**నాగార్జునసాగర్-నవభూమి:** నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో విజయవిహార్‌లోని తాగునీటి ట్యాంకులో 30కోతులు చనిపోయిన సంఘటనపై నందికొండ మునిసిపల్ కమిషనర్‌కు హెచఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. గతేడాది ఏప్రిల్ 2వ తేదీన ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో స్పందించిన ఎనఎస్పీ, మునిసిపల్ అదికారులు కోతుల కళేబరాలను నీటిట్యాంకులోంచి తీయించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అధికార, ప్రతిపక్ష నాయకులు, మానవహక్కుల సంఘం అధికారులు నీటి ట్యాంకును పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి నీటిట్యాంక్‌ను కూల్చివేసి నివాస గృహాలకు పైప్‌లైన ద్వారా నేరుగా నీటిని సరఫరా చేయించింది.

# రేపటి మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి

### వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి





**కాటారం,జూలై 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలో బుధవారం రోజున వికలాంగులు,వృద్ధులు, గీత కార్మికులు,బీడీ కార్మికులు,చేనేత కార్మికుల ఆద్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేసారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 వ తేదీ అనగా రేపు శుక్రవారం రోజున మందకృష్ణ మాదిగ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించు సభను విజయవంతం చేయాలని కోరారు.వికలాంగులకు 6000/- రూపాయలు,వృద్ధులు, వితంతువులకు 4000/- రూపాయలు అమలు చేయాలనే డిమాండ్ పై ఈ సభ ఉద్దేశమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పిపీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి వస్తే వితంతువులకు 4000/- రూపాయలు ఇస్తానని, వికలాంగులకు 6000/- రూపాయలు పెంచి ఇస్తానని ఆరు గ్యారంటీ లలో వాగ్దానం చేయడం జరిగినది అని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావాల్సిన ఇంత వరకు వికలాంగుల పట్ల,వృద్ధుల పట్ల, వితంతువుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండి పడ్డారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్బాలు,మాటలు పనికి రాకుండా పోయాయని,వికలాంగులను వృద్ధులను మోసం చేయుటలో నేనే నెంబర్ వన్ అని నిరూపించు కోవడం జరిగిందని అన్నారు.కాబట్టి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 25 వ తారీకు నాడు జరుగు సభను వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.వికలాంగుల జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్,జిల్లా ఇన్చార్జి రుద్రారపు రామచంద్రం మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి,అధ్యక్షులు చిరంజీవి,ఉపాధ్యక్షులు దుర్గం శంకరయ్య, వికలాంగుల మండల అధ్యక్షుడు రవీందర్, వికలాంగుల గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలయ్య, వికలాంగుల నాయకులు సంతోష్ రెడ్డి, వృద్ధులు, వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
10 | హైదరాబాద్
గురువారం
24 । జులై,2025

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: తీన్మార్ మల్లన్న



**తుర్కపల్లి-నవభూమిశ్రీ:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీనకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మాధాపూర్‌లో తీన్మార్ మల్లన్న ప్రథమ పుత్రిక చింతపండు సక్పాల్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా షూస్(బూట్లు) కలెక్టర్‌తో హనుమంతరావుతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మాధాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. మాధాపూర్‌లో ప్రైవేట్ స్కూల్ బస్సులు తిరగొద్దన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు సహా 50పాఠశాలల్లో 2,279 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో సత్యనారాయణ, తహసీల్దార్ గుగులోత దేశ్యానాయక్, ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన కమిటీ చైర్మన సూదగాని హరిశంకర్ గౌడ్, ఎంఈవో మాలతి, ప్రధానోపాధ్యాయులు,పాల్గొన్నారు

## మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు



- ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
- కాటారం వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ

**కాటారం,జూలై 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని విత్తనాలు,ఫెర్టిలైజర్ దుకాణాలలో బుధవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా తనకీలు నిర్వహించారు.మండల కేంద్రం లోని లక్ష్మీ గణపతి ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఏసిఎస్)లలో కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ బుధవారం రోజున తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు తీసు కుంటామని,ఎరువులు ఎక్కువ ధరలకు అమ్మరాదని ఫెర్టిలైజర్ దుకాణ యజమానులకు హెచ్చరించారు.నకిలీ విత్తనాలు అమ్మిన, ఎరువులు ఎక్కువ ధరలకు అమ్మిన వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని,ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలు, మందులు, ఎరువులు అమ్మినట్లైతే కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణ దారులను హెచ్చరించారు.ఎరువుల దుకాణాలలో ఉన్న నిల్వల రిజిస్టర్‌లను తనిఖీలు చేశారు. ఫెర్టిలైజర్ షాప్ లలో స్టాక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.కాటారం సబ్ డివిజన్ పరిధి లోని ఐదు మండలాల్లో ఎరువుల దుకాణాల వ్యాపారులు విత్తనాలు కాని,ఎరువులు గాని,పురుగు మందులు గాని బ్లాక్ మార్కెట్ లో విక్రయించరాదని,ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను విక్రయిస్తే తగిన చర్యలు తీసు కుంటామని అధికారులు దుకాణ యజమానులకు సూచించారు.ఎరువుల దుకాణ యజమానులు కూడా వారి వారి సమస్యలను అధికారులకు తెలియ పర్చారు.సానుకూలంగా స్పందించిన అధికారులు ఏమైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుక రావాలని, తప్పకుండా తగు చర్యలు తీసు కుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ,కాటారం రెవిన్యూ ఇన్ స్పెక్టర్‌లు దుకాణ యజమానులకు తెలియజేసారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రం



**కాటారం,జూలై 23 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేరే విధంగా మండల తహసిల్దార్‌ల ద్వారా ఉపాధ్యాయుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రోజున కాటారం మండల తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో యుఎస్ పిసి జిల్లా నాయకులు బొల్లం సతీష్, అజ్మీరా లక్ష్మణ్ నాయక్,బానోతు రాజు నాయక్, క్యాతం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లల రక్షణ కొరకే " బేటి బచావొ - బేటి పడావో " పథకం

- జిల్లా మహిళా సాధికారత ఇంచార్జి మిషన్ కో ఆర్డినేటర్ అనూష
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు






**కాటారం,జూలై 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశానుసారం (ఉమెన్ హబ్) మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మౌనిక ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది అనూష,మమతలు మహిళలకు బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన సదస్సును నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత ఇంచార్జి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ... మహిళలకు కేంద్ర ప్రభుత్వం బేటి బచావో-బేటి పడావో పథకం ముఖ్యంగా ఆడపిల్లల రక్షణ,విద్య కోసం ప్రారంభించారని,ఆడ,మగ సమానమేనని, బాల్య వివాహాలు నేరమని,లింగ వివక్షత చూప వద్దని మరియు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పించారు.ఇద్దరూ ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలని,గర్భిణీలకు,బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181 ను ఉపయోగించు కోవాలని,18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098,వృద్ధులు 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లను ఉపయోగించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక,డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత, హాస్పటల్ సిబ్బంది గర్భిణీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**తుర్కపల్లి-నవభూమి:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూసివేయించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులు భర్తీ చేయడంతో పాటు ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో పనితీరు మెరుగు పడాలి

- ప్రతీ సంక్షేమ కార్యక్రమ అమల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి
- ప్రతిష్టాత్మక పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు
- మండలాల వారీగా కమిటీలు ధరలను నిర్ణయించాలి
- భూభారతి దరఖాస్తులను గడువులో పూర్తి చేయాల్సిందే
- నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవు
- ఆగస్టు1నుండి12 వరకు స్వచ్ఛ దనం.పచ్చదనం స్పెషల్ డ్రైవ్
- ఇంకుడు గుంతల నిర్మాణంలో అధికారుల కృషి అభినందనీయం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలఅమలులోజిల్లాపురోగతి సాధించేలాగా అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.ఇందిరమ్మ ఇల్లు, పాఠశాల,హాస్టల్లసందర్శన నివేదిక సమర్పణ, భూభాంతిదరఖాస్తులు, వనమహోత్సవం,వర్షాలు తదితర అంశాలపైన అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ)రోహిత్ సింగ్లతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,మంజూరైన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభఆయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో మానటరింగ్ చేయాలని అన్నారు.దశల వారీగా పూర్తి అవుతున్న ఇళ్లకు సంబందించిన లబ్ధిదారులకు నిర్నిత గడువులో డబ్బులు జమయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వపాఠశాలలు,రెసిడెన్షియల్ హాస్టల్లను విద్యాసంవత్సరం ముగిసే వరకు తనిఖీలుచేయాలనీ కలెక్టర్ స్పష్టం చేసారు ప్రతీ వారం సందర్శించి వసతుల నివేదికలను సమర్పించా లన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయాలనీ వారి అభ్యాసన సామర్థ్యలను కూడా చెక్ చేయాలన్నారు. శానిటేషన్ నిర్వహణ పక్కగా ఉండేలా చూడాలన్నారు.రెవిన్యూ సదస్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కారించాలన్నారు.

మండలాల వారీగా పురోగతి సాధించాలని.నిర్లక్ష్యంగా వ్యవహారస్తే సహించేదిలేదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగ భూభారతి దరఖాస్తుల పరిష్కారం పూర్తి కావలిసిందేనని కలెక్టర్ స్పష్టం చేసారు మీసేవలో రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్న దరఖాస్తులను కూడ త్వరగా డిస్పొ చేయాలన్నారు.వన మహోత్సవంపైన మాట్లాడుతూ. శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు నాటిన ప్రతీ మొక్కను పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.వర్షాలు ప్రారంభంమైన నేపథ్యంలో ఫిట్టింగ్ ప్రారంభించాలన్నారు.ప్రత్యేకదృష్టి పెట్టాలని, వచ్చే వారం రివ్యూ మీటింగ్కి ప్రగతి కనపడాలన్నారు స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్ లక్ష్యాన్ని ప్రతీ గ్రామం వారీగా పూర్తి కావాలన్నారు.సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని, శానిటేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు.ఆగష్టు1నుండి12వరకుస్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలన్నారు.. స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రతీగ్రామంలో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాలు జరగాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారుల%శీ%దరు అప్రమత్తంగా ఉండాలని గతంలో ఎక్కడైనా వర్షాల వల్ల బాగా ప్రభావితం ప్రాంతాల మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలన్నారు.వర్షాల వల్ల సమస్యలు ఏర్పడే ప్రాంతాలను ముందే గుర్తించాలన్నారు.తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణాల కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యి లక్ష్యాన్ని పూర్తి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు ఈసమావేశంలో జడ్పీసీఈఓ మాధురిషా,ఆర్డీవోలు, డిఆర్డిఏ పీడీ,వసంత, తహసీల్దార్లు, వివిధశాఖలక ుచెందినజిల్లాస్థాయి అధికారులు,ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు

# రఘునాథ్‌పల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- జడ్పీహెచ్ఎస్, పిహెచ్సి ఫర్టిలైజర్ షాప్లను పరిశీలించిన కలెక్టర్
- వంద శాతంతో హాజరు ఉండాలి..అనుమతి లేకుండా గైర్హాజరు కావద్దు
- పరిశుభ్రంగా మధ్యాహ్న భోజన తయారీ..అవసరమైన సబ్జెక్ట్‌లను రివిజన్ చేయాలి
- రిజిస్టర్లు అప్ డేట్‌తో ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు కావాలి
- యూరియా నిల్వలపై డిస్ప్లే ఉండాలి..కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- రైతు ఫోన్ నెంబర్తోసహాఅమ్మకాల వివరాలుండాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







**జనగామ నవభూమి ప్రతినిధి**

జిల్లాలోని రఘునాథ పల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులు, ఫర్టీ లైజర్ షాపులను బుధవారంజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీలతో పరిశీలించారు.జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠినచర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.ముందుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లి హాజరైన టీచర్ల వివరాలనుఅలాగే మధ్యాహ్నభోజనంకుసంబందించి రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు

అనంతరం క్లాస్ రూంలకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపైన కలెక్టర్ మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్,నోట్ బుక్స్, వచ్చాయా?, మధ్యాహ్న భోజనం బాగుంటుంధా?మెనూ ప్రకారం మంచిగా పెడుతున్నారా? లేదా? అలాగే ఫుడ్ కమిటీలోవిద్యార్థులు ప్రత్యేకంగా.భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారుకూరగాయలు, కిరాణం సామాగ్రిని ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు.ఈసందర్భంగా పదవతరగతి విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, వందశాతంతో తప్పకుండా అందరూ పాస్ అవ్వాలన్నారు.

హైఎస్ట్ మార్క్స్ వచ్చేలా కృషి చేయాలన్నారు.ఏఏ విద్యార్థులు ఏయే సబ్జెక్ట్ లో వీక్గా ఉన్నారో? ఒక్కో విద్యార్థిని అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్ లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు.ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలలకు వచ్చేలాగా మానటరింగ్ చేయాలన్నారు.చివరగా మధ్యాహ్న భోజన తయారీని కలెక్టర్ స్వయంగాపరిశీలించారు ఎంత మంది విద్యార్థులకు ఎంత క్వాంటిటీతో వంటను తయారు చేస్తున్నారని?పరిశుభ్రమైన నీటితోనే వంటను చేయాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు

అనంతరం పీహెచ్సి కేంద్రాన్ని సందర్శించి అధికారుల హాజరు రిజిస్టర్ పట్టిక, ఓపి,టీబీ ముక్తా భారత్ అభియాన్,గర్భిణీల నమోదులను కలెక్టర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్ని అంశాలను రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలుచేయాలనీ, అందులోను నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలన్నారు.తదనంతరంమండలంలోని వెంకటేశ్వర, లక్ష్మి ఫర్టిలైజర్ షాప్లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో షాప్ల ముందు ఉన్నటు వంటి యూరియా నిల్వల బోర్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు యూరియాను ఏవిధంగా విక్రయ అమ్మకాల ప్రక్రియ వివరాలను

ఏ విధంగా నమోదు చేస్తున్నారని షాప్ యాజమాన్యంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గోదాంలో ఉన్న స్థాక్ను పరిశీలించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదని అనవసరంగా కొరత సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు పక్కాగా అమ్మకాలు జరగాలని ఏరైతుకు ఎంత విక్రయించారో? వారి ఫోన్ నెంబర్లతో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు.

ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బోజన్న,జిల్లావ్యవసాయ అధికారిని అంబికా సోని, మండల తహసిల్దార్ ఎంపీడీవో, మెడికల్ అధికారి తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీపై నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్







**జనగామ నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఆర్టీసీని బలోపేతం చేయడంలో నమ్మకాన్ని పెంచినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.బుధవారం జనగామ బస్టాండ్లో మహాలక్ష్మి పథకంతో విజయవంతంగా ఆర్టీసీ సంస్థ ప్రగతిబాటలో పయనిస్తున్నందున వేడుకలు ఘనంగానిర్వహించడం జరిగిందనీ కలెక్టర్ తెలిపారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక్కజనగామ జిల్లా డిపోలో 2.26 కోట్ల మహిళలు ప్రయాణించి 108.96 కోట్లు ఆర్టీసీ ప్రగతిసాధించినట్లు తెలియజేశారుఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంఎనలేనిదనిమహిళలు ఎక్కని బస్సులేదని కొనియాడారు.బస్సుల ద్వారా ఆదాయం సమకూరడంతో మహిళసంఘాలు బస్లను కొనుగోలుతో తద్వారాలబ్ధి పొందడమే కాక ఆబస్సులకు యజమానులుగా మారారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.మహిళలు సాధికారిత దిశగా కొనసాగటం ఇదిఒక తార్కాణంగా పేర్కొన్నారు.ఏఎస్పి పండేరి చేతన్ నితిన్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ లాభాల బాటలో పయనించడం సంతోషకరంగా ఉందని అందుకు మహాలక్ష్మి పథకమే కారణమని తెలియజేశారు. బస్టాండ్లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాల న్నారు. తమ వస్తువులను జాగ్రత్తపరుచు కోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు నిరంతరంపర్యవేక్షణ చేస్తూ ప్రయాణికులకు మరింత భద్రత కల్పించాలన్నారు.ఈసందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ, ఆర్టీసీ ప్రగతిని తెలియజేస్తూ ఒకప్పుడు 36 వేల మంది ప్రయాణించే ఈ ప్రాంతం ఇప్పుడు 56 వేల మంది ప్రయాణికులతో 66శాతం మహిళలతోనే ప్రయాణాలు కొనసాగుతున్నట్లు వివరించారు. 97ఆర్టీసీ డిపోలకు సంబంధించిన 341బస్ స్టేషన్లలో ఈ వేడుకలను ఘనంగానిర్వహించుకుంటున్నట్లు తెలియజేశారు. ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలోపరుగులు పెడుతున్నదని అందుకు ఆర్టీసీ ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువ లేనిదన్నారు.ఉచిత బస్సు

ప్రయాణ సౌకర్యంతో ఆర్థికంగా లబ్ధి పొందుతున్న మహిళ ఉద్యోగులు మండల విద్యాశాఖ అధికారి కళావతి, ఉపాధ్యాయురాలు స్వరూపలు స్పందిస్తూ జనగామ ప్రాంతం జన సాంద్రత గల ప్రాంతమని ఆర్టీసీ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడంలో విజయవంతం సాధించిందన్నారు.ప్రతి నెల ఆర్థిక భారం తగ్గడంతో కుటుంబాలు ఆనందంగా ఉన్నాయన్నారు.

ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో ప్రగతిబాటలోదూసుకు పోతుండడం తో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటీలలో గెలుపొంధారు. ఈసందర్భంగా కలెక్టర్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక బహుమతులను అందించారు.

ఈకార్యక్రమంలోడిఆర్డిఓఅదనపు పిడి నూరుద్దీన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మమత ఆర్టీసీ అధికారులు సిబ్బంది ఉచిత మహిళప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# కన్నతండ్రి.. కర్కోటకుడై..చిన్నారికి చిత్రహింసలు

- అకారణంగా చిన్నారి ముఖంపై కాలుతో తన్నుతూ దండన
- భార్య వారించినా దుర్మార్గం.. ఆ వీడియో వాట్సాప్ స్టేటస్‌గా
- నెట్‌లో వైరల్ అవడంతో వెలుగులోకి.. కేసు నమోదు
- కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో ఘటన





**బూర్గంపాడు-నవభూమి:** బుద్ధిగా హోంవర్క్ చేసుకుంటున్న బాలిక పట్ల కన్నతండ్రి మూర?ంగా ప్రవర్తించాడు. అకారణంగా ఆమెను దండించాడు. భార్య అడ్డుపడినా పదే పదే చిన్నారి బిగ్గరగా రోదిస్తున్నా ఆమె ముఖంపై కాలుతో తన్నాడు! పైగా ఆ దృశ్యాలను తన వాట్సాప్ స్టేట్‌సగా పెట్టుకున్నాడు. కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఈ ఘటన జరిగింది. బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంకు చెందిన రమేశ్ అనే వ్యక్తి సారపాక ఐటీసీ కర్మాగారంలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఓ ఇంటిని అద్దెకు తీసుకుని భార్య భవాని, కుమార్తెతో కలిసి ఉంటున్నాడు. అతడి కూతురు నాలుగో తరగతి చదువుతోంది. ఈ నెల 20న బాలిక ఇంట్లో హోంవర్క్ చేసుకుంటుండగా పక్కన కుర్చీ వేసుకొని కూర్చొని.. ఆమెను కాలితో తన్నుతూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేశాడు. భార్య అడ్డుపడగా ఆమెతో గొడవకు దిగాడు.కూతురిని భర్త తన్నుతున్న దృశ్యాలను భార్య వీడియో తీసి.. దాన్ని అధికారులకు పంపుతానని అతడిని బెదిరించింది. అయితే.. 'నువ్వేంటి అధికారులకు పంపేది?'అంటూ రెచ్చిపోయిన అతడు.. సెల్‌ఫోన్‌ను లాక్కుని ఆ వీడియోను తీసుకుని వాట్సాప్ స్టేట్‌సగా పెట్టుకున్నాడు. ఆ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారగా.. కొందరు చైల్డ్ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. స్పందించిన ఆ అధికారులు ఐసీడీఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సక్కుబాయి విచారణ జరిపి ఘటనపై మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమేశ్‌పై జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని ఎస్సై ప్రసాద్ తెలిపారు. కాగా, ఘటన అనంతరం రమేశ్ భార్య కూతురిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. రమేశ్.. క్రికెట్ బెట్టింగులకు అలవాటుపడి అప్పులపాలయ్యాడని, మద్యానికి బానిసై తరచూ ఇంట్లో గొడవ పడుతుండేవాడని స్థానికులు చెబుతున్నారు.